జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :159 పేజీలు 8 వెల : 5 ఆదివారం 29 మార్చి 2026





2లో..

## మరోమారు పెరిగిన బంగారం ధరలు


2లో..

## కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం

కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు



# ఇక అమరావతి ప్రజారాజధాని

తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు.

విభజన సమయంలో బస్సులోనుంచి పాలన

9 నెలల కాలంలో సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం

భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ఉద్వేగ ప్రసంగం

అమరావతి రాజధాని కోసం ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

2లో..

జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబు



## భూములు లాక్కుంటే చూస్తూ కూర్చోవాల?

హైదరాబాద్: ప్రజలకు నష్టం జరిగితే.. ఆరు నూరైనా అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారని, ఆయన మాటలకు భయపడేది లేదని చెప్పారు. రెండేళ్లు ఆగితే ప్రజలే కాంగ్రెస్‌ను బహిష్కరిస్తారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో 10 వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూడు వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూములు లాక్కుంటుంటే మేం చూస్తూ కూర్చోవాలా? ప్రజల కోసం కోర్టులకే కాదు..ద
ఎంత దూరమైనా వెళ్తాం అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.



## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం

ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

2లో..

'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది.


2లో..

## అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

రాజధాని మహిళా రైతులపై కేసులు

ఆనాటి పాపాలను ఇంకా ఎలా మరచిపోగలం

అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటం మరువలేనిది

అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన

అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని.. అది అమరావతి


2లో..

గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు

భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు

బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం

అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం

అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ

వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే..

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..అది అమరావతి

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం



చేశారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడని పవన్ అన్నారు.

# ఇక అమరావతి ప్రజారాజధాని

అమరావతి: ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండుస్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ– గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

అమరావతి:అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు. ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు. ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ



తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మహిళలు కట్టుకున్న చీరలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనిత ఆరోపించారు. మహిళల పోరాటానికి మద్దతు ఇచ్చిన వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశారని హోంమంత్రి మండిపడ్డారు. రైతులు పాదయాత్రలో భోజనం చేసే సమయంలో టెంట్లు కూల్చివేశారన్నారు. దీంతో మట్టిలో, రోడ్లపై కూర్చుని రైతులు అన్నం తినాల్సిన దారుణ పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. ఇలాంటి అనేక దారుణాల నుంచి అమరావతిని మళ్లీ సాధించుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అమరావతికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రైతుల ఉద్యమాన్ని గుర్తు చేసుకుని ఈరోజు అసెంబ్లీలో అమరావతి తీర్మానానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా

విజయవాడ: జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఎపిలో అయినా, విభజిత ఎపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని పది లక్షల రూపాయలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు. అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఈ సందర్భంగా స్మరించుకున్నారు చంద్రబాబు. కరెంటులేక పొలాలు ఎండిపోతున్నాయని తాను అసెంబ్లీని వాయిదావేసి మరీ క్షేత్రస్థాయికి వెళ్లిన రోజులు గుర్తున్నాయన్నారు. '90వ దశకం చివరలో నేను విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. దేశం కోసం, రాష్ట్రం కోసం నేను విద్యుత్ తీసుకొచ్చినా.. దురదృష్టవశాత్తూ 2004లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి. నేడు సమాజంలో విలువలు పడిపోవడం, సిద్ధాంతాలు మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ.రామారావును ఒకసారి 'మీరు కమ్యూనిజమా, సోషలిజమా లేక క్యాపిటలిజమా?' అని అడిగితే.. తానొక 'ఉత్తమ మానవతావాదిని' అని ఆయన సమాధానమిచ్చారు' అని ముఖ్యమంత్రి నాటి జ్ఞాపకాలను గురించి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి ఏపీ సీఎం మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటే నాడు అందరూ నవ్వుకున్నారు. కానీ పాతికేళ్ల తర్వాత నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్లలో 25 శాతం హైదరాబాద్‌కే వస్తున్నాయి. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 నుంచి 2024 మధ్య జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా నష్టపోయింది. మళ్లీ మనం అశ్రద్ధ చేస్తే, సమస్యలు వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా మూడు రాజధానులని మాట్లాడారు. కొంతవరకు మీడియా అంతా కూడా దీనిని ఖండించారు, అయినా పట్టించుకోలేదని చంద్రబాబు చెప్పారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో అంచనాలకు అందని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు రోజులుగా ధరల్లో ఓ మోస్తరు మార్పులు కనిపించినప్పటికీ నేడు అనూహ్యంగా భారీ స్థాయిలో ధరలు పెరిగాయి. భారత్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర సగటున రూ.2,500 మేర పెరిగింది. కిలో వెండి ధరలో రూ.5 వేల మేర పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (మార్చి 28) ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090కు చేరుకుంది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధర రూ.2,510 మేర పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.2,300ల మేర పెరిగి రూ.1,35,750కు చేరుకుంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం రూ.2.5 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ల పసిడి ధర 4,492 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్స్ వెండి ధర 69 డాలర్లుగా ఉంది.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న



బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు.

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

## సజ్జల తీరుపై మండిపడ్డ లోకేశ్

### ఆయన జ్ఞానం ఏపాటిదో తెలుసని ఎద్దేవా

అమరావతి: వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. సజ్జల జ్ఞానం ఎంతవరకు ఉందో అందరికీ తెలుసని.. వైసీపీలో సజ్జల ఎవరు అని ప్రశ్నించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో తీర్మానంచేసినట్లు తెలిపారు. ఈరోజు రాత్రికి అసెంబ్లీ తీర్మానం ఢిల్లీకి వెళ్తుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లు పెడతారని భావిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర కేబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని.. ఏప్రిల్ 2వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పార్లమెంట్‌లో వైసీపీ వాళ్లు ఏం చేస్తారో చూడాలన్నారు మంత్రి. అసెంబ్లీలోనే బిల్లుకు వాళ్లు రావాల్సి ఉందని.. వాళ్లు రాకపోవడంతో అమరావతిపై వైసీపీకి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుందన్నారు. అసెంబ్లీ జరుగుతుంటే సెక్యూరిటీ ఎంత ఉందో మీరే చూడండి. బ్లూ బుక్ ప్రకారం అందరూ ప్రోటోకాల్ ఇవ్వాల్సిందే. పాదయాత్రలో చంద్రబాబుకు సినిమా చూపిస్తామని జగన్ అన్నారు. ఆయన సినిమా ఏమిటో అందరికీ తెలుసు. ఆ సినిమా ఎలా ఆడిందో ప్రజలందరికీ తెలుసు. వైసీపీలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా వాళ్లు అసెంబ్లీకి రావడం లేదు. మేము మాత్రం 11 గంటలకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాము. 11 గంటలకు ముహూర్తం చూసి మరి పెట్టాము' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

న్యూఢిల్లీ: మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభిం చారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు.విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా–దిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో–లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

# అమరావతి రాజధానిపై చట్టబద్ద బిల్లు

**ఇది చారిత్రిక సన్నివేశం అన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వ్యాఖ్య**

అమరావతి:ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టారు. ఉదయం సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు శాసనసభలో ఈ బిల్లును సీఎం ప్రవేశపెట్టడంతో తీర్మానంపై చర్చ మొదలైంది. తీర్మానంపై 20 మందికి పైగా సభ్యులు మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. ఈ శాసనసభ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించే యజ్ఞం ఈ సమావేశంతో మొదలవుతోందని స్పీకర్ అన్నారు. 2014లో నడిసంద్రంలో చుక్కాని లేని నావలా ఆంధ్రప్రదేశ్ ఉందని.. అలాంటి సమయంలో దార్శనికుడు చంద్రబాబుకు రాష్ట్రాన్ని ప్రజలు అప్పగించారని తెలిపారు. చంద్రబాబు ప్రగతి బాటలో నడిపించాలని ప్రణాళికలు రూపొందించారన్నారు. అందరి సంప్రదింపులతో అమరావతిని రాజధానిగా ఖరారు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని రైతులు తమ ప్రాణప్రదమైన భూములను రాజధాని కోసం విరాళంగా ఇచ్చారని తెలిపారు. అన్నదాతల అండతోనే రాజధానికి భూమి లభించిందని... అమరావతి రాజధాని పనులు వేగంగా ముందుకు సాగాయని స్పీకర్ తెలిపారు. 2019లో అమరావతికి అడ్డంకులు ఎదురయ్యాయన్నారు

స్పీకర్. మూడు రాజధానుల పేరిట తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత నిర్ణయాలు కొనసాగించాలనే సూత్రానికి విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. చేతికి కొబ్బరికాయ చిక్కినట్లు ప్రవర్తించి, అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కు వెళ్లిందని వ్యాఖ్యానించారు. పాలకులు కూడా విధ్వంసానికి పాల్పడవచ్చని ఈ సంఘటనలు నిరూపించాయని స్పీకర్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా చేస్తున్నారని స్పీకర్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ధృడ సంకల్పం ఫలితంగా దీనికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించిందన్నారు.

# చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధిం చాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.



## వ్యక్తి దారుణ హత్య.

**ఉదయం న్యూస్ సి.బెళగల్ మార్చి 28**





మండల పరిధిలోని కే సింగవరం గ్రామంలో శనివారం బోయ మల్లికార్జున (27సం) దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యతో సి.బెళగల్ మండల ప్రజలు ఒక్కసారిగా ఉ లిక్కిపడ్డారు. ఈ హత్యకు ముఖ్య కారణం పాత కక్షలే అని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే సి.బెళగల్ మండలం లోని కే సింగవరం గ్రామంలో సొట్ట నాగన్న మరియు బోయ వెంకట్ రాముడు కుటుంబీకులకు గతంలోనే పాత కక్షలు ఉన్నాయి. ఈ పాత ఘర్షణలకు సంబంధించిసి. బెలగల్ పోలీస్ స్టేషన్ లో 2017 సంవత్సరంలో కేసులు కూడా నమోదయ్యాయి. ఇది మనసులో పెట్టుకున్న సొట్ట నాగన్న మృతిని తల్లి పట్ల శుక్రవారం రాత్రి అనుచితంగా ప్రవర్తించడంతో ఇరు కుటుంబాల మధ్య రాత్రి సుమారు 10 గంటల సమయంలో తీవ్రవాగ్వాదం జరిగింది. దీంతో ఎలాగైనా మల్లికార్జున ను అంతం చేయాలని సొట్ట నాగన్న కుటుంబీకులు పన్నాగం పన్నారు. శనివారం ఉదయం పథకం ప్రకారం సొట్ట నాగన్న, బోయ పెద్ద సుంకన్న, సుధాకర్, చిన్న సుంకన్న వీరితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి గ్రామంలో ఉన్న మల్లికార్జున ను తమ మోటార్ సైకిల్ పై అపహరించి గ్రామ శివారులోని పొలాలలోకి తీసుకువెళ్లి విచక్షణ రహితంగా వేటకో డవలతో నరకగా కుడికాలు పూర్తిగా తెగిపడింది. దీంతో అధిక రక్తస్రావమై అక్కడక్కడే మల్లికార్జున మృతి చెందాడు. మల్లికార్జున మృతి చెందాడా లేదా అని నిర్ధారించుకున్న తర్వాత నిందితులు అక్కడినుండి పరారయ్యారు. విషయం తెలుసుకున్న సి. బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు తమ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని హత్యకు గల వివరాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి.

**ఉదయం న్యూస్ సి.బెళగల్ మార్చి 28**



మండల పరిధిలోని సంగాల గ్రామ సమీపాన ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సి.బెళగల్ కు చెందిన బోయ రాముడు ( 35 సం) బోయ చిన్న బజారి, రంగమ్మ లకు ఏడుగురు సంతానం ఇందులో మృతుడు ఐదవ సంతానం . చనిపోయిన వ్యక్తి రోజువారి కూలిగా తిమ్మం దొడ్డి గ్రామంలో ఇసుకట్రాక్టర్ పని నిమిత్తం వెళ్లిశుక్రవారం తెల్లవారుజామున సుమారు ఐదున్నర గంటల సమయంలో తమ పని ముగించుకొని తిరిగి తన స్వగ్రామానికి ఇసుక ట్రాక్టర్ పై బయలుదేరి వస్తుండగా మార్గమధ్యలో ఇసుక వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో రాముడు అనే వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య రామలక్ష్మి, ఒక కుమారుడు కూతురు సంతానం. ఇంటికి పెద్ద దిక్కు మరణించడంతో ఆ చిన్నారుల రోదనలు పలువురి చూపరులను కంటతడి పెట్టించాయి.

## జోరుగా ఎద్దుల బండ్ల గిరక

**ఉదయం న్యూస్ మార్చి 28సి.బెళగల్**



మండల పరిధిలోని మారందొడ్డి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయం ఆలయ కమిటీ సమక్షంలో ఎద్దులబండ్ల గిరక పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుండి ఎద్దుల జతలు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ఎద్దుల జతలకు మొదటి బహుమతి 15000 రూపాయలను పులకుర్తి నరసింహులు కు మొదటి బహుమతి దాత జిక్కిరి భాష, రెండవ బహుమతి 10000 రూపాయలు,మూడో బహుమతి 5000 రూపాయలను, గెలుపొందిన ఎద్దుల జతల యజమానులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ జిల్లా కార్యదర్శి జిక్రియ భాష మాజీ సర్పంచ్ రుక్మాంద, గ్రామ కమిటీ సభ్యులు ప్రజలు రైతు సోదరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





**కర్నూలు, మార్చి 28:**

సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు.శనివారం కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సమాచార శాఖ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన జర్నలిస్టుల మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ సందర్శించారు. మెడికల్ క్యాంప్ లో జర్నలిస్టుల కు వైద్య పరీక్షల్లో భాగంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన పరీక్షలను నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రభుత్వం నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, కిమ్స్ వైద్యులు డా.ఎస్.భాను, డా.మహమ్మద్ నిహాల్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ లు, కె.ఎం.బాషా, ఆనంద్ కుమార్, పెద్ద సంఖ్యలో జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

**చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా**

**దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు**

**కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం**



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని,
లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన
అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామీజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ
బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

# మైదుకూరు బార్ అసోసియేషన్ ఎన్నిక

**కడప బ్యూరో( మైదుకూరు) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు కోర్ట్ లో బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా తిప్పన పట్టాభిరాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీగా యశ్వంత్ రాయలు,లేడీస్ సెక్రెటరీగా బి. హేమావతి లను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పట్టాభిరాముడు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

# ఆర్ అండ్ బి రోడ్లపై రకరకాల ధాన్యం వేసి ఎండబెట్టి రైతులపై చర్యలు తీసుకోవాలి...

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

రోడ్లపై విచ్చలవిడిగా రైతులు మొక్కజొన్నలు, ఒడ్లు, విచ్చలవిడిగా రోడ్లపై ఆరబోయడం చట్ట విరుద్ధం నేరం అయినప్పటికీ ఎటువంటి నియమాలు లెక్కచేయకుండా విచ్చలివిడిగా రోడ్లపై ఆరబోసి సామాన్య ప్రజలను బలిగొంటున్నారు..రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్..ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రోడ్లపై ఎటువంటి దాన్యాలో ఆరబోయకూడదు అని చెప్పినప్పటికీ రైతులు అటువంటివి పాటించకుండా దీనిపై సంబంధిత జిల్లా కలెక్టర్ గారు సంబంధిత మండలాల ఎమ్మార్వో గారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, రైతులు నిబంధనలు పాటించకపోవడం వల్ల రోడ్లపై ప్రయాణించే సామాన్య ప్రజలు రోడ్లకు బలి అవుతున్నారని ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు




ముత్యాలపాడు గ్రామంలో మాట్లాడుతూ రైతులు రోడ్లపై విచ్చలవిడిగా మొక్కజొన్న ధాన్యాలను ఆరబోయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరిగి ప్రయాణికులు యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ముత్యాలపాడు టు కృష్ణాపురం వరకు రోడ్లపై దాన్యం ఆరబోయడం వలన ఒకపక్క ఒక గొప్ప పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి అహోబిల క్షేత్రం కు ఎంతోమంది భక్తాదులు వారి కుటుంబ సమేతంగా వస్తూ ఉంటారు అటువంటివారు ఈరోజు రోడ్డుపై ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నారు ఈ విషయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ గారు

సంబంధిత మండల రెవెన్యూ ఆఫీసర్లు గమనించి విచ్చలవిడిగా రోడ్లపై మొక్కజొన్నలు ఆరబోసిన రైతుల పైన క్రమశిక్షణ చర్యలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని రోడ్లపై ప్రయాణించే భక్తాదుల ప్రయాణికులకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ గారిని సంబంధిత మండల రెవెన్యూ ఆఫీసర్లకు తెలియజేస్తా వున్నాము లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆళ్లగడ్డ పట్టణ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు..

# టిడిపి ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం

**మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి పిలుపు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, నమస్కారం తెలియజేస్తూ ముఖ్యంగామహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసింది. 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.... రేపు మార్చి 29 న (ఆదివారం)పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి , తెదేపా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు , మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ల పిలుపు మేరకు,ప్రతి గ్రామంలో పార్టీ దిమ్మెలను ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఎగురవేయాలన్నారు. పాత దిమ్మెలను శుభ్రం చేసి, రంగులు వేసి సిద్ధం చేయాలి. దిమ్మెలు లేని చోట కొత్తవి ఏర్పాటు చేయించాలన్నారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకుడు తన ఇంటి మీద పార్టీ జెండాను సగర్వంగా ఎగురవేయాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం... అని మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వచ్చే నెల 7వ తేదీన కోడెల పంపిణీ

**గోశాలలో అందుబాటులో 300 కోడెలు**

**ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్ ,**



మార్చి 28 : వచ్చే నెల (ఏప్రిల్)7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ ( https://rajannasircilla.telangana.gov.in/ ) లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.

# అన్నమయ్య జిల్లాను వ్యర్థ రహితంగా మార్చాలి

**రాయచోటి, మార్చి 28:ఉదయం ప్రతినిధి)**




జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు వ్యర్థ రహిత (జీరో వేస్ట్) కేంద్రాలుగా మారాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.శనివారం మదనపల్లి పట్టణంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు. ఈ నెలకు "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" అనే అంశాన్ని ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి అనుగుణంగా విద్యాసంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని, వాటిని సరైన విధంగా వేరు చేసి నిర్వహించకపోతే పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్, హానికర వ్యర్థాలను వేర్వేరు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఇంజినీరింగ్ కాలేజీలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్, క్యాంటీన్ వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని, ప్రతి సంస్థ తమకు సంబంధించిన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నగదు లేదా వస్తువులు అందించే విధానం అమల్లో ఉందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.పర్యాటక ప్రదేశాలు, అడవుల్లో చెత్త పారవేయడం వల్ల కాలుష్యం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా శుభ్రతను పాటించాలని సూచించారు. శుభ్రత ఒక రోజు కార్యక్రమం కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.విద్యార్థులు ఈ శుభ్రత సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి తీసుకెళ్లి ప్రతి ఇంటిని కూడా జీరో వేస్ట్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# శ్రీరామనవమి సందర్భంగా బండలాగుడు పోటీలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్యాపిలి మండల పరిధిలోని గల ఎస్.రంగాపురం గ్రామం నందు శ్రీరామ నవమి సందర్భంగా పెద్ద ఎత్తున ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వాహకులు శుక్రవారం రోజున ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన బండలాగుడు పోటీలలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుగ్గలి మండల ఎంపీపీ రామాంజనమ్మ భర్త మాజీ సర్పంచ్ శభాష్ పురం హనుమంతు తమ వంతు సహకారంగా 20వేల రూపాయలను నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శభాష్ పురం మాజీ సర్పంచ్ హనుమంతు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.గ్రామాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందని ఆయన తెలియజేశారు. పండుగ వాతావరణంలో నిర్వహించే ఇలాంటి పోటీల ద్వారా పల్లెటూర్లలో గొప్ప పండుగ వాతావరణం నెలకొంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రవేశ ఫలితాలలో సత్తా చాటిన సాధన విద్యానికేతన్ విద్యార్థి షేక్ అలియా సిద్ధిక్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రవేశాల కొరకు నిర్వహించిన పరీక్షల ఫలితాలలో తుగ్గలి సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి షేక్ ఆలియా సిద్ధిక్ సత్తా చాటి రాష్ట్రంలో 67వ ర్యాంక్ సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు భాస్కర్ యాదవ్ విద్యార్థిను అభినందిస్తూ,విద్యార్థిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు షేక్ జుబీనా బేగం,రహంతుల్ల లకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యతోపాటుగా క్రీడలపై ఆసక్తి గల విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.సాధన స్కూల్ విద్యార్థులు ఎప్పటికీ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలోనూ మరియు జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలోను సత్తా చాటారని ఆయన తెలియజేశారు. ఇప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో సాధన స్కూల్ విద్యార్థి రాష్ట్రవ్యాప్తంగా 67వ ర్యాంకు సాధించింది అని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా గురుకుల ప్రవేశ పరీక్షలలో సత్తా చాటిన షేక్ ఆలియా సిద్ధిక్ ను ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# శుభ్రత మన బాధ్యత... ఆరోగ్యం మన సంపద......

**డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసులు......**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శుభ్రత మన బాధ్యత ఆరోగ్యం మన సంపద అని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు.శనివారం బ్రహ్మంగారిమఠం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, హాస్టల్స్ పాఠశాలలు జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్ గా మారాలన్నారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ ,ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. పై కార్యక్రమాల్లో ఎంఈఓ పుల్లయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ , సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది , విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నీట్ లో 33 వ ర్యాంక్ సాధించిన ఆళ్లగడ్డ యువ వైద్యురాలు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని సి.పి తిమ్మారెడ్డి వీధికి చెందిన డాక్టర్ రాజేష్ రెడ్డి సతీమణి డాక్టర్ శ్రీదేవి 2026 సంవత్సరానికి గాను నీట్ జాతీయ స్థాయి సూపర్ స్పెషలిటీ గైనిక్ విభాగం లో 33 వ ర్యాంక్ సాధించి ఆళ్లగడ్డ కే గర్వకారణంగా నిలిచారు. తమిళనాడు వేలూరు లోని జ వీ జ కళాశాలలో గైనిక్ ఆంకాలజీ విభాగం లో ఆమె సీట్ సాధించినట్లు ఆళ్లగడ్డ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం యు) ప్రెసిడెంట్ డాక్టర్ సి.రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికే గర్వకారంగా నిలిచిన డా .శ్రీదేవి ని డాక్టర్స్ అసోసియేషన్ అభినందించింది.

# మీర్జాపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం...

**కొలిమిగుండ్ల మార్చి 28 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం గ్రామంలో శనివారం నాడు ఆంజనేయ స్వామి గుడి దగ్గర స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకుడు వేణు యాదవ్, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు కలిసి గ్రామ పరిశుభ్రత గురించి వారు ప్రజలకు వివరించారు. గ్రామంలో ఉన్న ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇప్పటినుండి డస్ట్ పిన్నులలో వేయాలని వారు అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి మరియు టిడిపి నాయకుడు వేణు యాదవ్ కలిసి గ్రామంలోని ప్రజలకు డస్ట్ పిన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫైల్ నేమ్.. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ కు కంపోస్టు తయారీ బిన్స్ ను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మూడవ శనివారం రంజాన్ పండుగ సందర్భంగా సెలవు దినం రావడంతో ప్రస్తుత శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జీరో వేస్టేజ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని సిబ్బంది శ్రమదానం చేసి శు భ్రపరచడం జరిగిందని తెలిపారు.


ప్రభుత్వం ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా తమ కార్యాలయం ఆవరణలో కూడా నీటి నిలువ ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇకపై ఇల్లు అపార్ట్మెంట్స్ నిర్మించే ప్రజలకు కూడా ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే ప్లాన్ అప్రూవల్ చేసేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కిషోర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రారంభించిన ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు తుమ్మనవేణ రజిత, కుంటు రాధతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ఇప్పటివరకు అయిన ఖర్చు, ప్రభుత్వం నుండి వచ్చిన బిల్లులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకొని పూర్తి లబ్ధి పొందాలని సూచించారు.ఈ సందర్భంగా హౌసింగ్, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. మోడల్ గ్రామాలు, మొదటి మొదటి దఫాలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని అన్నారు.కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్, డి.ఈ వెంకటరమణ, ఏ.ఈ శ్రీజ,ఎంపీడీవో మల్హోత్రా,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# తడి పొడి చెత్త, గోబార్ధన్ గ్యాస్, నీటిని శుద్ధి చేసే,నిర్వహణపై గాయత్రి డైట్ (టీటీసీ ) కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**వనపర్తి ఉదయం న్యూస్**




వనపర్తి జిల్లా చిన్న మందడి గ్రామం లో శనివారం పెద్ద మందడ్డి మండలంలో వనపర్తి జిల్లా తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన ప్రోగ్రాంలో భాగంగా ఘన వ్యర్థాల వేరు చేయు విధానంపై గాయత్రి డైట్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే చిన్నా మందడ్డి గ్రామంలో లో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ, గోబార్ధన్ గ్యాస్, నీటిని శుద్ధి చేసే కేంద్రాన్ని సందర్శించారు.తడి ,పొడి చెత్త వేరు చేయడం కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని, టి. ఎన్. జి. సి కోఆర్డినేటర్ సూర్య కిరణ్ మరియు ఎస్బి ఎం జిల్లా కోఆర్డినేటర్ జై.రమేష్.. వివరించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ పుష్ప ,ఎకో క్లబ్ కోఆర్డినేటర్ నిరంజన్ వాల్లి . మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచిస్తూనే తడి చెత్తను పొడి చెత్తను తమ దైనందిన జీవితంలో అనుసరిస్తూ ముందుకెళ్లాలని వివరించారు.ఈ కార్యక్రమనికి చిన్నా మందడ్డి గ్రామ సర్పంచ్,స్వరూప ఉప సర్పంచ్ రవి గాయత్రి డైట్ ( టీటీసీ ) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఏపీ ఓ సురేష్, ఈసీ సత్యం,పంచాయతీ కార్యదర్శి రమేష్ .... గాయత్రి కాలేజ్ నాగేందర్ అధ్యాపకులు, మరియు వార్డ్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆహ్వానించిన కాశినాయన మండలం,బసనపల్లె గ్రామవాస్తవ్యులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలం, బసనపల్లె గ్రామంలో నిర్వహించనున్న శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన మంచూరు సూర్యనారాయణ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో దేవినేని వెంకట సుబ్బారెడ్డి,బసిరెడ్డి రామ సుబ్బారెడ్డి,బుసిరెడ్డి మనోహర్ రెడ్డి,బసిరెడ్డి విజయభాస్కరరెడ్డి,ఎదురు భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి,పోలేరు, పోలయ్య, మునీంద్రయాదవ్, బిజివేములనారాయణరెడ్డి,సాయి,రాజారెడ్డి ,ఓబుల్ రెడ్డి రమణారెడ్డి,ఓబుల్ రెడ్డి శ్రీనివాసులురెడ్డి , పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగరి బైరవ ప్రసాద్ ,అందూరు వెంకట సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.

**హొళగుంద,ఉదయం న్యూస్:**



మండల కేంద్రంలో శనివారం ఐజి ఆర్ కె రవికృష్ణ,ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి,ఎస్ఐ దిలీప్ కుమార్ మెగా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు స్థానిక బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట రామయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు,డ్రగ్స్ లాంటి మత్తు పానీయాలకు అలవాటు పడకుండా,వాటికి దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ,దేవనకొండ,ఆస్పరీ సీఐలు,ఆరు మండలాల ఎస్ఐలు,ఏఎస్ఐలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై జవాన్ జై కిసాన్ అగ్ని వీర ఆర్మీ ఉచిత కోచింగ్ సెంటర్ లో పేర్లు నమోదు చేసుకోండి ఎక్స్ ఆర్మీ మహేష్

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి డిస్టిక్ లో జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ మొదలవుతుంది అకాడమీ కోచ్ సెల్ నెంబర్ 7093980623 పేదింటి రైతన్న బిడ్డల కలలను, ఆశయాలను, తీర్చేందుకు ఫ్రీ ఫిజికల్ ట్రైనింగ్, ఫ్రీ ఎడ్యుకేషన్, హాస్టల్ వసతి కల్పించబడుతుంది, అగ్ని వీర్ ఆర్మీ భారత సైన్యంలో అగ్ని వీర్ నియామకాలు 25000ం ఖాళీలు ఉన్నాయి ఫిబ్రవరి 13 నుండి మొదలుకొని ఏప్రిల్ 1వ తేదీ ముగియనున్నాయి, కాబట్టి 10వ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులు, వయసు 17, 1/2 నుండి 22 ఏండ్ల మధ్య ఉండాలి (01 జులై 2005- 01 జూలై 2009 మధ్య జన్మించి ఉండాలి, ఇందుట్లో గాను పోస్టులు జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, ట్రేడ్స్ మెన్, నర్సింగ్, నర్సింగ్ అసిస్టెంట్ ,ఉమెన్ మిలట్రీ పోలీస్, ఒక వ్యక్తి రెండు పోస్టులకు అప్లికేషన్ చేసుకోవచ్చు టెన్త్ క్లాస్ ఉన్నవాళ్లు జనరల్ డ్యూటీ, ట్రేడ్స్ మాన్, కు అప్లై చేసుకోవచ్చు. ఇంటర్ ఎంపీసీ ఉన్నవాళ్లు టెక్నికల్, బైపిసి ఉన్నవాళ్లు నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్, క్లర్క్, అండ్ జనరల్ డ్యూటీకి కూడా అప్లికేషన్ చేసుకోవచ్చు, (నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్) పర్మనెంట్ డ్యూటీ అగ్ని వీర్ ఆర్మీ లాస్ట్ డేట్ ఏప్రిల్ 1 లోగా ముగియబోతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు హరహత ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోగలరు జైహింద్, జై జవాన్ జై కిసాన్.

## సామాజిక తనిఖీ. ప్రజా వేదిక




**హొళగుంద,ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీఓ విజయలలిత ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశానికి ప్రొసైడింగ్ అధికారి(డ్వామా పిడి)గా మాధవీలత హాజరైయ్యారు. జరిగినది.ఈ సందర్భంగా ప్రొసైడింగ్ అధికారి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను 1141 పనులు జరిగాయాని,ఇందుకు గాను రూ.151556151/- లు వినియోగించడమైనది.మరియు సామాజిక తనిఖీలో రూ.13246/- రికవరీకి ఆదేశించి రూ.1350/- లను పెనాల్టీ కూడా విధించడమైనదన్నారు.ఈ మొత్తాన్ని సంబధిత సిబ్బంది నుండి రికవరీ చేయవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిఓ సకీలబేగం,ఎపిడి లోకేశ్వర్, ఎస్ ఆర్ పి కాంతయ్య,ఏవిఓ ఆదినారాయణ,ఏఈ యమునప్ప,వర్మ,ఏపీఓలు తిమ్మారెడ్డి,భక్తవత్సలం,ఈసి సూర్యప్రకాష్,టెక్నికల్ అసిస్టెంట్లు,పీల్డ్ అసిస్టెంట్లు,మేట్లు,డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బహిరంగ వేలం.




**హొళగుంద,ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక మేజర్ గ్రామ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయ వనరులైన హోటల్ సైట్లు 1,2,3,4,5 మరియు వారపు సంత మార్కెట్,బస్టాండ్,సృజల స్రవంతిలకు శనివారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ బహిరంగ వేలం నిర్వహించారు.ఇందులో హోటల్ సైట్ - 1ని దిడ్డి చిన్న మల్లయ్య 3 లక్షల 75 వేలు దక్కించున్నారు.హోటల్ సైట్ - 2ను నూర్జహాన్ 3 లక్షల 57 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 3ను దిడ్డి నాగప్ప 3 లక్షల 35 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 4ను వీరన్న గౌడ 3 లక్షల 68 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 5 చాకలి పార్వతి 2 లక్షల 81 వేలకు దక్కించుకున్నారు.సృజల స్రవంతి (వాటర్ ప్లాంట్) వీరన్న గౌడ 62 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వారపు సంత మార్కెట్,బస్టాండ్ లను వాయిదా వేసినట్లు తెలిపారు.అలాగే పాటదారులు పాడిన మొత్తాన్ని వారం రోజుల్లో చెల్లించాలని చెప్పారు.

# పెండింగ్ మ్యుటేషన్ల క్లియరెన్స్‌కు చర్యలు అవసరం

**సేవలలో పారదర్శకతతో ప్రజల సంతృప్తి పెంపు**

**భూసంబంధిత సమస్యల పరిష్కారంపై దృష్టి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**

**నంద్యాల, మార్చి 28:-**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలను వేగవంతంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో మండల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫ్రూూ గడువు దాటి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను ప్రాధాన్యంగా తీసుకుని వారం రోజుల్లోగా పూర్తిచేయాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని బనగానపల్లె డివిజన్‌లో 66, డోన్‌లో 21, ఆత్మకూరు డివిజన్‌లో 172, నంద్యాల డివిజన్‌లో 227 మ్యుటేషన్లు ఫ్రూూ గడువు దాటి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వీటిని త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. టెక్నికల్ సమస్యలు ఉన్న మ్యుటేషన్లను కూడా పరిష్కార మార్గాలు కనుగొని పూర్తి చేయాలని, అభ్యంతరాలు ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అవసరమైతే తిరస్కరించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియలో భాగంగా బనగానపల్లె డివిజన్‌లో 26 గ్రామాలు, డోన్‌లో 7, ఆత్మకూరులో 41, నంద్యాలలో 38 గ్రామాలు కలిపి మొత్తం 112 గ్రామాల్లో ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రీసర్వేకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి పెంచాలన్నారు. కొత్తబురుజు గ్రామంలో నెల వ్యవధిలో 74 పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం గారు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఈ విషయంపై డోన్ తహసీల్దార్‌ను ప్రశ్నించగా, ప్రస్తుతం 27 సర్వీసింగ్ అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ 9వ తేదీలోగా పరిష్కరించాలన్నారు.జిల్లాలో కుల ధృవీకరణ పత్రాల కోసం మొత్తం 7,07,462 దరఖాస్తులు అందగా, 2,71,039 ఆమోదించబడ్డాయని, మిగిలిన 4,36,423 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో గణనీయమైన సంఖ్యలో కేసులు కేవలం పర్యవేక్షణ లోపం వల్ల నిలిచిపోయాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో మాత్రమే 15,500కు పైగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 1,28,000 మంది వలస కార్మికులకు సంబంధించిన వివరాల సేకరణలో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి, దీనికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరస్కరించబడిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించి అర్హులకు న్యాయం చేయాలి. హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, డేటా ఎంట్రీలో జరిగిన పొరపాట్లను వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్కూళ్లు, కళాశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

డీఐపీఆర్ఓ, నంద్యాల ద్వారా జారీ

# సర్దార్ పటేల్ ఎందుకు ప్రధాని కాలేదు!

**సర్దార్ పటేల్ ఎందుకు ప్రధాని కాలేదు**

సర్దార్ వల్లభాయి పటేల్ భారత దేశపు తొలి ప్రధానమంత్రి ఎందుకు కాలేదు. పటేల్ కాకుండా జవహర్ లాల్ నెహ్రూ ప్రధాని ఎలా, ఎందుకయ్యారు అనే ప్రశ్నలు తరుచూ తారసపడుతూ ఉంటాయి. వీరిద్దరి గురించి మాట్లాడినప్పుడే కాకుండా, గాంధీజీ గురించి విమర్శలు చేసేటప్పుడు కూడా ఈ విషయాలను ప్రస్తావిస్తూ సర్దార్ పటేల్ ప్రధాని కాకపోవడానికి గాంధీజీ యే కారణమన్నట్లు కొన్ని వివరణలు వినబడుతూ ఉంటాయి. పటేలు కాదని గాంధీజీ జవహర్లాల్ నెహ్రూను ప్రధానమంత్రిగా చేశారా అని కూడా ఆలోచన చెయ్యాలి. గాంధీజీ సర్దార్ పటేల్ ఒకే ప్రాంతం వారు. అంతే కాదు వారిద్దరూ ఒకే నెల అంటే అక్టోబర్ లోనే జన్మించారు. సొంత అన్న కన్నా ఎక్కువగా గాంధీజీని గౌరవించారు పటేల్. అందుకే వారిద్దరిని రామ లక్ష్మణులుగా పేర్కొనేవారు చాలా సీదాసాదాగా గ్రామీణుల తరహాలో వీరిద్దరి ఆహార్యం మనకు కనబడుతుంది. గాంధీజీ మాటను పటేల్ పెడచెవిన పెట్టిన సందర్భం కానీ, అలాగే పటేల్ను గాంధీజీ అనాదరించిన సందర్భం కాని లేదు. గాంధీజీకి జవహర్ లాల్ నెహ్రూకు సుమారు 20 ఏళ్ళ వయస్సు తేడా ఉంది. గాంధీజీ, సర్దార్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ ఈ ముగ్గురు ఇంగ్లాండ్ లో బారిష్టర్ చదువే చదివారు. ఆ మాత్రం వెసులుబాటు దొరికింది అంటే వారు సంపన్నులు కిందనే మనం పరిగణించాలి. అయితే జవహర్ లాల్ బాగా పరపతి గల ధనవంతుడైన న్యాయవాది, రాజకీయ నాయకుడైన మోతిలాల్ నెహ్రూ కుమారుడు కావడం విశేషం. వయస్సు పరంగా సర్దార్ పటేల్ గాంధీజికి తమ్ముడు వంటివాడైతే జవహర్లాల్ కుమారుడు లాంటి వారు. నిజానికి హేమాహేమీలు లాంటి రాజకీయ నాయకులు భారత దేశంలోని ప్రతి ప్రంతం నుండి వచ్చారు. జే.బి. కృపలాని బాబూ రాజేంద్రప్రసాద్, సరార్దర్ పటేల్, నేతాజీ, జవహర్లాల్ నెహ్రూ, సి రాజగోపాలాచారి, కమలాదేవి ఛటోపాధ్యాయ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, టంగుటూరి ప్రకాశం పంతులు, సర్వేపల్లి రాధాకృష్ణ వంటి అనితర సాధ్యమైన బృందం గాంధీజీకి ఉండేది. అంతకు ముందు తరంలో బాలగంగాధరతిలక్, గోపాలకృష్ణ గోఖలే, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, అరవిందుఘోష్ వంటి వారు తగిన నేపథ్యాన్ని సిద్ధం చేశారు. భావజాలపు నేపథ్యం, వ్యక్తిగత మైన స్వభావం, ఆకర్షింపబడిన చైతన్యం వంటి కారణాల రిత్యా ప్రతి నాయకుడికి ఒక ప్రత్యేకమైన మూర్తిమత్వం సిద్ధించి ఉంటుంది. భాషల కతీతంగా, స్వభావాలకతీతంగా దేశానికి అప్పటికి అవసరమైన లక్ష్యం పట్ల ఏకభావాన్ని కలిగి ఉండేలా తన బృందాన్ని సమాయత్తం చేసుకోగలిగారు గాంధీజీ తద్వారా మొత్తం దేశానికి పిలుపు ఇస్తే దానికి స్పందించే రీతిలో ప్రజ ఏకమైంది. భారతదేశం స్వాతంత్ర్యం పొందే నాటికి అంటే 1947 ఆగస్టు సమయానికి, సర్దార్ పటేల్ 72 ఏళ్ల వృద్ధుడు కాగా, జవహర్ లాల్ నెహ్రూకు 58 ఏళ్ల వయస్సు. నెహ్రూ మొత్తం మధ్యంతర ప్రభుత్వంతో కూడా కలిపితే 18 ఏళ్లు ప్రధానమంత్రిగా ఉండటం, తర్వాత చాలా తక్కువ వ్యవధిలో ఇందిరాగాంధీ అటు పిమ్మట రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రులు కావడం, రాజీవ్ గాంధీ తర్వాత కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ కీలకం కావడం వంటి కారానాలతో జటిలమైనసమస్యల గురించి చార్చించుకున్నప్పుడు నెహ్రూ కాకుండా మరొకరు ప్రధాని అయి ఉంటే.... అనే చర్చ వచ్చే అవకాశం సహజంగానే ఉంటుంది. నేతాజీ, పటేల్, రాజాజీ, ప్రకాశం పంతులు, బాబూ రాజేంద్ర ప్రసాద్ ఇలాంటి పలువురు నేతలు... తమకు దక్కాల్సిన ప్రాధాన్యతను క్రమంగా కోల్పోయారనేది మరో విమర్శ. ఈ ధోరనిలో కొందరికి మరికొంత మంది వ్యతిరేకతతో పటేల్ పట్ల అభిమానం పెరిగింది.



స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి రోజుల్లోనే కాశ్మీర్ విషయంలో నెహ్రూ ప్రకటనలను పటేల్ విభేదించారు. భారతదేశం చైనాతోనే కాకుండా పాకిస్తాన్తో చాలా సార్లు తలపడాల్సి వచ్చింది. ఇందులో కీలకమైన విషయం కాశ్మీరు కావడంతో ప్రతి సందర్భంలోనూ ఎంతో మందికి పటేల్ గుర్తుకు రాకమానరు. ఆల్ ఇండియా సర్వీసెస్ ఏర్పాటుకు సంబంధించి చేసిన కృషి గానీ, ఈ సర్వీసులకు సంబంధించిన అధికారులు స్థిరంగా పనిచేస్తే భారతదేశపు ఐక్యతకు డోకా ఉ ఒడదని.... పటేల్ స్పష్టంగా ప్రకటించి ఉండటం వలన గానీ.. కొన్ని సందర్భాల్లో కొందరు గుర్తు చేస్తూ ఉంటారు. నేటికీ కాశ్మీరు సమస్య ప్రపంచవ్యాప్తంగా అడపాదడపా చర్చకివస్తూ ఉంటుంది. గాంధీజీ హత్యకు గురైన రోజు అంటే 1948 జనవరి30వ తేదిన పటేల్ను నెహ్రూను విడివిడిగా పిలిచి ఈ అంశంపై గాంధీజీ చర్చించాలని నిర్ణయమైంది. అందుకు కారణం ఏంటంటే అంతర్జాతీయ పత్రికలో భారత ప్రధాని, ఉప ప్రధాని మధ్య విభేదాలు అనే వార్త చాలా ప్రధానంగా కనబడుతుండేది. దీనికి సంబంధించి చర్చించాలని పటేల్ ఆరోజు కుమార్తె మణిబెన్ తో పాటు సాయంకాలం వచ్చి మాట్లాడిన అనంతరం గాంధీజీ ప్రార్ధనకు వెళ్లడం మార్గ మధ్యంలో గాంధీజీ హత్యకు గురి కావడం చరిత్ర. ఆ రోజు కాసేపటి తర్వాత నెహ్రూ ఇదే విషయం గురించి గాంధీజీతో చర్చించాలి. అయితే అది జరగకుండానే బాపూజీ కన్నుమూశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజున అంటే 1947 ఆగస్టు 15న గాంధీజీ ఎక్కడ ఉన్నారు ఆయన ఢిల్లీకి రాలేదు. కలకత్తా ప్రాంతాల్లోని నౌఖలలో 1946 అక్టోబరులో సంభవించిన మత ఘర్షణలను రూపుమాపాలని నడుం కట్టి అప్పటికి పది నెలలుగా అక్కడే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన ఆనందంగా ఉండకుండా మత విభేదాలు మిగిలాయని భేదిస్తూ బాధపడ్డారు. మరొక విషయం ఏమిటంటే అప్పటికే పటేల్ ఆరోగ్యం కొంత దెబ్బతిని ఉండటం. అయితే ప్రతి కాంగ్రెస్ నాయకుడు చేసే ఘనకార్యానికి లేదా, తీసుకునే ప్రతి నిర్ణయానికి గాంధీజీ ఆమోదముద్ర ఉందనే ఒక నమ్మకం నేటికీ చాలామందిలో ఉంది కనుక పటేల్ వయస్సును పరిగణలోకి తీసుకో కుండా ఈ వాదం తీసుకురావడం మామూలై పోయింది.

## రెండోసారి బార్ ప్రెసిడెంట్‌గా మధు బాబు

**పత్తికొండ నూర్( ఉదయం న్యూస్)**



పత్తికొండ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ అధ్యక్షులుగా హోరాహోరీ పోటీలో అధ్యక్ష పదవికి ఒక ఓటుతో వై మధు బాబు రెండోసారి విజయం సాధించారు. జనరల్ సెక్రటరీ జగదీష్ 23 ఓట్లతో విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్ కి జై రవి కుమార్ 9 ఓటుతో వరుసగా మూడోసారి విజయం సాధించారు లైబ్రరీ మరియు జాయింట్ సెక్రటరీ పోస్ట్ కి ఎం నరసరావు ఐదు ఓట్లతో వరుసగా రెండోసారి విజయం సాధించారు సరోజ బాయ్ కోశాధికారిగా, లేడీ రిప్రజెంటేటివ్ గా షేక్ షాజిదా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ సందర్భంగా భారత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పై మధుబాబు మాట్లాడుతూ. న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటుకు, న్యాయవాదులకు ఇల్లు,ఇళ్ల స్థలాల మంజూరు కోసం, పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవనాల కోసం భవిష్యత్ కార్యాచరణ తీసుకొని న్యాయవాదులందరి సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు.

## సూర్య భారత్ గ్యాస్ ఆకస్మిక తనిఖీలు చేసిన సీఐ జయన్న,సి.ఎస్.డి.టి

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**




పత్తికొండ పట్టణంలో ఉన్న సూర్య భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం మరియు గోడౌన్‌లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ రోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలను పత్తికొండ సిఐ జయన్న మరియు సి.ఎస్.డి.టి పత్తికొండ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తనిఖీల సందర్భంగా డొమెస్టిక్ మరియు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పరిశీలించగా, ఈ రోజు వచ్చిన గ్యాస్ లోడ్‌కు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని గుర్తించారు. దీనిపై గౌరవ సి.ఎస్.డి పంచనామా నిర్వహించి, నివేదిక తయారు చేయడం జరిగింది.అదనంగా, గ్యాస్ డెలివరీ సిబ్బందికి కఠిన హెచ్చరికలు జారీ చేయబడినవి. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు మాత్రమే సిలిండర్లు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఏజెన్సీపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జయన్న హెచ్చరించారు.



## ..రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది...ఎంపీ బస్తిపాటి నాగరాజు

**(ఉదయం న్యూస్)**

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో శ్రీ కోదండ రామ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించి, వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు... రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా పెట్టుబడి సాయం, మద్దతు ధరతో పంట కొనుగోలు, సబ్సిడీపై యంత్రాల పంపిణీ, మరియు రద్దు చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వంటి చర్యలతోద

రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు...

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## హోటళ్లకు సరఫరా చేస్తున్న 352 కిలోల కుళ్ళిన కోడి మాంసాన్ని: హైదరాబాద్ అధికారులు పట్టివేత?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హోటల్ సరఫరా చేస్తున్నా కుళ్ళిన కోడి మాంసాన్ని స్వాధీనం చేసుకుని, ఈ సరఫరాలో పాలుపంచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. సరైన FSSAI లైసెన్సు లేని హోటళ్లలో మాంసం తినవద్దని పోలీసులు సలహా ఇస్తున్నారు. భారీగా పట్టివేత, భరత్ నగర్‌లో 352 కిలోల కుళ్ళిన మాంసం పట్టుబడింది. అరెస్టు, మాంసం సరఫరా చేస్తున్న 66 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. ముందస్తు హెచ్చరిక FSSAI లైసెన్సులు లేని హోటళ్లకు దూరంగా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నార్ను

## గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపురేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త. ఏప్రిల్, మే, జూన్ నెలల కోటా రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి 18 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీఐ వద్ద భారీగా బియ్యం నిల్వలు ఉండటంతో కొత్తగా వచ్చే ధాన్యానికి చోటు లేకుండా పోయింది. వాటిని ఖాళీ చేసేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే శివతాండవమే: సీఎం రేవంత్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ గండిపేట మండలం మంచిరేవులలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం దేవుడి నిర్ణయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించడం భగవత్ కార్యంగా భావిస్తున్నామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే నాగరికత అభివృద్ధి చెందిందన్నారు. తెలిసో తెలియకో నదులను కలుషితం చేస్తున్నామని, కాలుష్యం వల్లే వచ్చే సమస్యలేంటో ఢిల్లీని చూస్తే తెలుస్తోందన్నారు. ఈశ్వరుడి ఆశీర్వాదంతో మూసీ నది ప్రక్షాళన చేస్తామని, ఎవరైనా అడ్డుపడితే రాష్ట్ర ప్రభుత్వం శివతాండవం చేస్తుందని హెచ్చరించారు.

# అమరావతి ఇక అఖండ జ్యోతి!

**డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వేలాది మంది రైతుల త్యాగం, లక్షలాది మంది ప్రజల ఆశల ప్రతిరూపం. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంలో సాగిన అమరావతి ఉద్యమం, నేడు ఒక చారిత్రక విజయ తీరానికి చేరుకుందని డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. అన్నారు 2026, మార్చి 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానం.. ఆనాడు రోడ్లపై రక్తం చిందిన రైతులకు, అవమానాలు భరించిన ఆడబిడ్డలకు దక్కిన అసలైన గౌరవం. గుండెకోతకు.. చట్టబద్ధమైన ఊరట!జగన్ మూడు రాజధానుల ప్రకటన వెలువడిన నాటి నుండి అమరావతి ఒక ఆవేదన నిలయంగా మారింది. అమరవీరుల త్యాగం: రాజధాని కోసం భూములిచ్చిన 600 మందికి పైగా రైతులు ఒత్తిడి, ఆందోళనలతో గుండె ఆగి మరణించారు. వారి మరణాలకు నేడు అసెంబ్లీ సాక్షిగా ఒక చట్టబద్ధమైన గుర్తింపు లభించింది. ఆడబిడ్డల ఆక్రందన: నిరసన తెలుపుతున్న మహిళలను సైతం చూడకుండా, పోలీసు బూట్లతో తన్నించిన దృశ్యాలు, లాఠీ దెబ్బలు, అక్రమ అట్రాసిటీ కేసులు ఆంధ్రుల మనసుల్లో ఎప్పటికీ చెరగని గాయాలు. నేటి ఈ తీర్మానం ఆ గాయాలకు ఒక మందులా పనిచేయనుంది. విభజన చట్టానికి సవరణ: భవిష్యత్తుకు భరోసా అసెంబ్లీ తీర్మానం ప్రకారం, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్-5ను సవరించడం ద్వారా "అమరావతి" అనే పేరును కేంద్ర చట్టంలోనే చేర్చనున్నారు. శాశ్వత గుర్తింపు: "ఏపీ రాజధాని అమరావతి" అని కేంద్ర చట్టంలో స్పష్టంగా ఉండటం వల్ల, భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చడానికి వీలుండదు. పెట్టుబడిదారుల నమ్మకం: చట్టబద్ధత లభించడం వల్ల అంతర్జాతీయ పెట్టుబడులు మళ్లీ రాష్ట్రానికి వస్తాయి. ఇది ఆర్థిక నష్టాలను అరికట్టి, సంపదను సృష్టిస్తుంది. రాజకీయ స్థిరత్వం: గందరగోళానికి తెరపడి, రాష్ట్ర అభివృద్ధికి ఇంజిన్ అవుతుంది.

## హైదరాబాద్ కొత్త రూపం దాల్చిన ఐపీఎల్ బెట్టింగ్ దందా?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ లో కొత్త రూపం దాల్చిన ఐపీఎల్ బెట్టింగ్ దందా,ఐపీఎల్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో, క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్‌లో కూరుకుపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన వీడియోలో, గతంలో నిషేధించిన బెట్టింగ్ యాప్‌లు ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కొత్త రూపంలోకి మారాయని తెలిపారు. డబ్బు కోసం ఈ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్‌తో పాటు ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో జరిగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై కూడా నిఘా ఉందని, బెట్టింగ్ వల్ల అప్పుల పాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 94906 16555 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మానవత్వానికి మారుపేరు సీఐ విజయలక్ష్మి:

### గర్భిణీ స్త్రీకి రూ. 30 వేల ఆర్థిక సాయం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం:నేటి యాంత్రిక జీవనంలో తోటి మనిషి కష్టాన్ని చూసి స్పందించే గుణం మృగ్యమైపోతున్న తరుణంలో, "నేనున్నానంటూ" ముందుకొచ్చి తన ఉదారతను చాటుకున్నారు సీఐ విజయలక్ష్మి గారు. పోలీసు యూనిఫాంలో ఉన్నా, తన గుండె నిండా నిండిన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. సి.ఐ. శ్రీ విజయలక్ష్మి గారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసన్నపల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె జగన్ సాక్షి9 టీవీ రిపోర్టర్ సతీమణి శ్రీమతి రేణుక ప్రస్తుతం 9 నెలల నిండు గర్భిణీ. ప్రసవ సమయం ఆసన్నమవుతున్న వేళ, ఆ కుటుంబం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న విజయలక్ష్మి గారు తక్షణమే స్పందించారు. డెలివరీ ఖర్చుల నిమిత్తం ఏకంగా 30 వేల రూపాయల భారీ ఆర్థిక సాయాన్ని అందజేసి, ఆ పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని పేర్కొన్నారు. ఒక నిండు గర్భిణీ కన్నీరు తుడిచి, పుట్టబోయే బిడ్డకు భరోసానిచ్చిన విజయలక్ష్మి గారి ఉదారతపై మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇలాంటి గొప్ప మనసున్నవ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని స్థానికులు కొనియాడుతున్నారు. డబ్బు ఉండటం గొప్ప కాదు.. దాన్ని తోటివారి కష్టానికి ఖర్చు చేసే 'గుణం' ఉండటం అదృష్టం. విజయలక్ష్మి గారు కేవలం డబ్బు ఇవ్వడం లేదు.. ఒక నిండు ప్రాణానికి భరోసానిచ్చారు. స్వార్థం రాజ్యమేలుతున్న వేళ ఆమె ఒక వెలుగు కిరణంలా, ఆపదలో అండగా నిలిచే ఒక నిజమైన ఆపద్బాంధవురాలిలా నిలిచారు. పది మందికి సాయం చేయాలనే తపన ఉన్న ఒక అరుదైన వ్యక్తిత్వం ఆమెది. విజయలక్ష్మి గారు చేసిన ఈ నిస్వార్థ సేవకు మనం ఇచ్చే అతిపెద్ద గౌరవం.. ఈ వార్త చదువుతున్న ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆమెకు అభినందనలు తెలపడమే.

# శివతాండవం.... చిరస్మరణీయం....

**ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ కొండారెడ్డి.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



తెలుగు సాహిత్య లోకంలో పుట్టపర్తి నారాయణ చార్యులు రాసిన శివతాండవం చిరస్మరణీయ కావ్యమని ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐ కొండారెడ్డి కొనియాడాడు. శనివారం ఉదయం 9 గంటలకు పుట్టపర్తి నారాయణచార్యుల 112వ జయంతిని పురస్కరించుకుని శివాలయంకూడలిలో పుట్టపర్తినారాయణాచార్యుల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పుట్టపర్తి సాహితీ పీఠం అధ్యక్షులు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పుట్టపర్తి నారాయణచార్యులు మేరు పర్వతం లాంటివాడని హితవు పలికారు. ఆయన రచించిన శివతాండవం నాటికి నేటికి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప కావ్యమన్నారు. శివుడు తాండవమాడితే ఎలా ఉంటుందో తెలియని ప్రపంచానికి తన కలం ద్వారా శివుని తాండవాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించిన గొప్ప వ్యక్తిని చెప్పారు.

పుట్టపర్తి వారిని గౌరవించుకోడమంటే తెలుగు సాహిత్యాన్ని గౌరవించుకున్నట్లేనని వివరించారు. నారాయణచార్యులు అనంతపురంలో పుట్టి పెరిగినా తన సాహిత్య కార్యశాలగాప్రొద్దుటూరును ఎన్నుకున్నారని గుర్తు చేశారు.

# పిఆర్సీని అమలు చేసేవరకు పోరాటం ఆగదు.

**ఏప్రిల్ 1 న కలెక్టరేట్ వద్ద దీక్షలను జయప్రదం చేయండి**

**యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



12వ పిఆర్సీని అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించే వరకు పోరాటం ఆగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు.

శనివారం సాయంత్రం కడప లోని యుటిఎఫ్ భవన్లో ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సీని అమలు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, పిఆర్సీ అమలు చేయకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టగానే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను చెల్లిస్తామని పేర్కొన్న కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా పిఆర్సీని అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం పిఆర్సీ చైర్మన్ ను కూడా నియమించకుండా కాలయాపన చేయడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారని, ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉందని చెబుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకోవడంలో ఆంతర్యం ఏమిటని వారు నిలదీశారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని గుర్తెరిగి నడుచుకోవాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రతిపక్ష హోదాలో హామీలిచ్చిన కూటమి పెద్దలు అధికారం చేపట్టాక ఇచ్చిన హామీని విస్మరించడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. సిపిఎస్ రద్దు విషయంలో ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని వారు పేర్కొన్నారు. డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని పేర్కొన్న కూటమి నేతలు, మూడు డిఏలను చెల్లించకుండా పెండింగ్లో ఉంచడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనాలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం తగదన్నారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం కరుణ చూపడం లేదన్న విషయం స్పష్టమవుతున్నదన్నారు.

## పిడుగురాళ్ల - హైదరాబాద్ హైవేపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ

**పల్నాడు జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సంజీవరావు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 28 :**




పల్నాడు జిల్లా పిడుగురాళ్ల--హైదరాబాద్ హైవేపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు టోల్ ప్లాజా వద్ద ప్రతి వాహనాన్ని ఆపి, ముఖ్యంగా ఎమర్జెన్సీ డోర్ సౌకర్యం ఉందా లేదా అనే అంశశీపై క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, రవాణా నియమాలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సంజీవరావు మాట్లాడుతూ.. మార్కాపురం పరిధిలోని రాయవరం జంక్షన్ సమీపాన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాదు మేడ్చల్ నుండి కనిగిరి వెళుతుంటే అది ఒక టిప్పన్ను ఢీకొనటం వల్ల 14 మంది సజీవ దహనం అయ్యారు. 27 మంది ప్రాణాలతో రక్షింపబడ్డారు. ఆ సంఘటనను దృష్టిలో పెట్టుకొని రవాణా శాఖ కమిషనర్, సీనియర్ పోలీస్ ఆఫీసర్ డీజే, ఫైర్ డిపార్ట్మెంట్ వారందరూ స్పెషల్ డ్రైవ్ వారం రోజులు పాటు నిర్ణయిస్తామని చెప్పారు. దానిలో భాగంగా పల్నాడు జిల్లాలో తుమ్మలచెరువు టోల్ ప్లాజా, మాచర్ల వద్ద ఉన్న సాగర్ టోల్ ప్లాజా ఈ రెండు టోల్ ప్లాజా వద్ద, పోలీస్ ఆఫీసర్ ఎస్ ఐ, మా ట్రాన్స్పోర్ట్ ఏ ఎం డి, ఎండి, ఫైర్ డిపార్ట్మెంట్ నుండి ఒక ఆఫీసర్, ఆర్టీసీ నుండి ఒక ఆఫీసర్ అందరం గ్రూప్ గా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మనిషిని క్షుణ్ణంగా చెక్ చేస్తున్నాశీ, ఈ చెక్ చేయటం అనేది మా డిపార్ట్మెంట్ ప్రతిరోజు చేసే పనే, వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుంటాశీ, ఈ స్పెషల్ డ్రైవ్ ఇంకొంచెం మెరుగ్గా చెక్ చేయడం జరిగింది. బస్ కి ఎమర్జెన్సీ డోరు ఉందా లేదా, డోరు ఉన్నా అది సక్రమంగా పనిచేస్తుందా లేదా, డోర్ కి అడ్డంగా అదనపు చైర్ వేసారా? కొన్ని బస్సులకు ఎమర్జెన్సీ డోరే ఉండదు, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయా లేదా,2023 అక్టోబర్ తర్వాత తయారైన వెహికల్స్ అన్నిటికీ ఉన్నాయా లేదా, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్ , ఆర్టీసీ, ఫైర్ అందరం కలిసి చెక్ చేస్తున్నాం అన్నారు. ఏదైనా బస్సులో పై చెప్పినవన్నీ లేకపోతే కేసులు రాస్తున్నాం, నిన్న చెకింగ్ లో ఒక బస్సు డ్రైవర్ మద్యం త్రాగుతూ బస్సు నడుపుతున్నాడు, ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ 245 వచ్చింది, మామూలుగా 30 వరకే ఉండాలి, అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెడుతున్నారు అన్నారు. ఈ డ్రైవ్‌లో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ సంజీవరావు, ఆర్టీవో కృష్ణ , ఎస్ ఐ వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**జిల్లాలో సగటున 50 రోజులు కూడా పనులు కల్పించలేకపోయారు**

**సిఎం రేవంత్ రెడ్డి లాగుల తొండలు విడుస్తా అనడం విడ్డూరం**

**బడ్జెట్లో ఈ పథకానికి రూ .95,692 కోట్లను కేటాయించాం**

**ప్రతి ఒక్కరికీ 125 రోజులు పని కల్పించండి**

**అంకిరెడ్డిపల్లె, ముస్తాబాద్ లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**కేంద్ర మంత్రి హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ , బండి సంజయ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్,**



మార్చి 28 : ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చినా, తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, సిఎం రేవంత్ రెడ్డి లాగుల తొండలు విడుస్థా అనడం విడ్డూరంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజు సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముస్తాబాద్ లో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అంకిరెడ్డిపల్లెలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లడుతూ...దేశవ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలను ధార్మిక చింతనతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. ఏ గ్రామం వెళ్లినా, ఏ ఆలయం వెళ్లినా సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలతో కళకళలాడాయి తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షల నిధులతో, ముస్తాబాద్ అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది నా పార్లమెంట్ నియోజకవర్గంలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం. మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ఈసారి ( 2026-27) కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన వి వి బి - జీ రాం జీ (ఏదీ-+ =ూవీ +) పథకానికి 95 వేల 692 కోట్లను కేటాయించినం. గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ లో ఈ ఒక్క పథకానికే 40 శాతం నిధులు కేటాయించినం. మన తెలంగాణ విషయానికొస్తే... ఈ పథకం కింద 3 వేల కోట్లకుపైగా నిధులు వచ్చే అవకాశముంది. రాష్ట్రంలో సుమారు 32 లక్షల జాబ్ కార్డ్ హోల్డర్లు ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారు. ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినం. కానీ తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతున్నారు ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో ఆశించిన స్థాయిలో పనిదినాలు కల్పించలేకపోతున్నారు. ఈ జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారు. 6 వేలలోపు కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరుతున్నా... ఈ పథకానికి అయ్యే వ్యయంలో 60 శాతం నిధులను కేంద్రం ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సైతం జాప్యం లేకుండా 40 శాతం నిధులను విడుదల చేయాలని కోరుతున్నా. పంచాయతీలకు, మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు. కానీ నిత్యం కేంద్రంపై దుమ్మెత్తి పోయడం అలవాటైంది కాంగ్రెస్ ప్రభుత్వానికి . మోదీ ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా కావాల్సినన్ని ఎరువులను సరఫరా చేస్తున్నా... వాటిని అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదన్నారు ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి లాగుల తొండలు విడుస్తా అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. 6గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను దారి మళ్లిస్తున్నారు. కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టడాన్ని హర్షిస్తున్నాం. ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరైనా పార్టీ పెట్టొచ్చు. ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీలకే మనుగడ ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు

# క్రెడిట్ స్కోరు ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటున్నారా?




క్రెడిట్ కార్డుల్ని వాడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రెడిట్ కార్డు వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇదే మీ వడ్డీ రేట్లను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే అందుకే మీ క్రెడిట్ స్కోరు ఎంత ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలి. ఇప్పుడు పాన్ కార్డుతో క్రెడిట్ స్కోరు ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.

ప్రస్తుత రోజుల్లో డెబిట్ కార్డు కంటే క్రెడిట్ కార్డు వాడకం ఎక్కువైంది. అయితే క్రెడిట్ కార్డు వాడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనిపైనే మీ క్రెడిట్ హిస్టరీ ఆధారపడి ఉంటుంది. లిమిట్‌లో ఎక్కువ వాడినా, టైంకు బిల్ పే చేయకపోయినా క్రెడిట్ స్కోరుపై ప్రభావం చూపుతుంది. దీనిని బట్టే లోన్లపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే వడ్డీ తక్కువగా పడుతుందని చెప్పొచ్చు. క్రెడిట్ స్కోరు అనేది.. మన ఆర్థిక స్థితిగతుల్ని, రుణాలు తీర్చగలిగే సామర్థ్యాన్ని తెలిపే ఒక కొలమానం అని చెప్పొచ్చు. అందుకే క్రెడిట్ స్కోరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం ఉత్తమం. దీని ద్వారానే మనం క్రెడిట్ స్కోరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతాం. పాన్ కార్డు ద్వారా కూడా సిబిల్ స్కోరు చెక్ చేసుకోవచ్చు.

తొలుత మీ పాన్ కార్డు దగ్గర ఉంచుకోవాలి. దీంట్లో ఉన్న ప్రకారం మీ పేరు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబర్లను క్రెడిట్ స్కోరు తెలిపే వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సి వస్తుంది.

దేశంలో సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్వీఫాక్స్ వంటి చాలా క్రెడిట్ బ్యూరో సంస్థలు ఉన్నాయి. ఇవి క్రెడిట్ రిపోర్టుల్ని అందిస్తుంటాయి. వీటిల్లో దేన్నయినా మీరు ఎంచుకొని చెక్ చేసుకోవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లలో చెక్ చేసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

# దుమ్మురేపుతున్న స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దుమ్మురేపుతున్నాయి. గత రెండు సెషన్లలో నష్టపోయిన సూచీలు ఇవాళ మళ్లీ రికార్డు స్థాయి లాభాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఒక దశలో ఇవాళ ఏకంగా 1000 పాయింట్లకుపైగా పెరిగింది. అయితే ఇదే క్రమంలో ఒక స్టాక్ గత మూడేళ్ల కాలంలో అదిరిపోయే రిటర్న్స్ అందించింది. ఏకంగా 400 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయి లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇటీవల డిసెంబర్ ఆరంభంలో దూసుకెళ్లిన సూచీలు గత రెండు ట్రేడింగ్ సెషన్లలో నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ ఇవాళ భారీగా పెరిగాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా పెరిగి 70 వేల 600 మార్కు సమీపంలో ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 270 పాయింట్ల లాభంతో 21 వేల 200 మార్కు వద్ద ఉండటం విశేషం. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ దూసుకెళ్తున్నాయి. అయితే మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ పరుగులు పెడుతోంది. నమ్ముకున్న ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. గత 3 సంవత్సరాల వ్యవధిలోనే ఏకంగా 400 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



ఇదే కెవాల్ కిరణ్ క్లాతింగ్ లిమిటెడ్ స్టాక్. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ షార్ట్ టర్మ్‌లోనే మతిపోగొట్టే ప్రాఫిట్స్ అందించింది. దీంట్లో డబ్బులు పెట్టిన ఇన్వెస్టర్ మంచి లాభాలు అందుకున్నాడని చెప్పొచ్చు. గత మూడేళ్లుగా స్థిరంగా లాభాలు అందిస్తోంది. సరిగ్గా 3 సంవత్సరాల కిందట ఈ స్టాక్ ధర రూ. 153.30 వద్ద ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ. 790 లెవెల్స్‌కు చేరింది. అంటే ఏకంగా 417 శాతం వరకు పెరిగింది. ఈ లెక్కన మూడు సంవత్సరాల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద రూ. 5.16 లక్షలకు చేరింది. ఈ స్టాక్ ఆల్ టైం హై చూస్తే గనుక ఏకంగా 4068 శాతం పెరగడం విశేషం. అప్పుడు రూ. 19 షేరు నుంచి రూ. 790కి చేరింది. కెవాల్ కిరణ్ కంపెనీ విషయానికి వస్తే ఇది మెన్స్‌వియర్‌పై ఎక్కువ దృష్టి సారించింది. కిల్లర్, ఇంటిగ్రిటీ, లామన్ వంటి బ్రాండ్స్ దీనివే. ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ మంచి ప్రదర్శన కనబరిచింది. రెవెన్యూ ఏకంగా 16 శాతం పుంజుకుంది. కంపెనీ నికర లాభం రూ. 50 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఇదే త్రైమాసికంలో ఇది రూ. 39 కోట్లుగా ఉండేది. ఇక ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఈ స్టాక్‌కు బై రేటింగ్ ఇచ్చింది. రానున్న రోజుల్లో రూ. 850 లెవెల్స్‌కు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. మార్కెట్ విలువ రూ. 4.71 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 827.45 కాగా.. కనిష్ట విలువ రూ. 364.15గా ఉంది.

# వివాహ బంధంలోకి అడుగుపెట్టారా?



మీకు ఇటీవలే వివాహం జరిగిందా? భవిష్యత్? కోసం ఇప్పటి నుంచే ఆలోచించండి. కొత్త జంట కచ్చితంగా మంచి ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి కొత్తగా పెళ్లైన వారు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆర్థిక పాఠాలు నేర్చుకోవాలో ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

బ్యాచిలర్ జీవితానికి స్వస్తి పలుకుతూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారా? నిన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లున్నవారు, పెళ్లి తరువాత మనం అనే కొత్త బంధంతో ముందుగు వెళ్లాలి. తమ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఇద్దరూ భాగస్వాములు కావాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఒక మంచి అవగాహనతో ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడే భవిష్యత్ బంగారుమయం అవుతుంది. భవిష్యత్ కోసం ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి. వాస్తవానికి పెళ్లయిన వెంటనే డబ్బు గురించి మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ, డబ్బుల విషయంలో ఎలాంటి మొహమాటానికి తావులేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన ఆర్థిక చర్చ.. వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందంటున్నారు. అందుకే వివాహ బంధంలోకి అడుగు పెట్టిన కొత్త జంట.. ఆర్థిక విషయాలపై తమ జీవిత భాగస్వామి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు, పెట్టుబడులు, జీవిత లక్ష్యాల విషయంలో వ్యక్తుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండడం సహజం. కాబట్టి కొత్తగా పెళ్లైనవారు తమ అభిప్రాయాలను సమన్వయం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక వేసుకుంటే.. భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఒక జంటగా ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం తొలి రోజుల్లో కాస్త ఇబ్బందే. వ్యక్తిగత, ఆర్థిక లక్ష్యాలు భిన్నంగా ఉండవచ్చు. అందుకే భాగస్వామితో మీ లక్ష్యాల గురించి స్పష్టంగా చెప్పాలి. అలాగే మీ భాగస్వామి అభిప్రాయాలు సైతం అడిగి తెలుసుకోవాలి. అందులో ఇద్దరికి మధ్య ఉమ్మడిగా ఉన్న వాటిని ఒక చోట రాసి పెట్టుకోవాలి. ముఖ్యంగా సొంత ఇల్లు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, పదవీ విరమణ కోసం పొదుపు, తొందరగా పదవీ విరమణ లాంటి లక్ష్యాల గురించి చర్చించుకుని, ఒక పటిష్టమైన ప్రణాళిక వేసుకోవాలి.

కొత్త జీవితం ప్రారంభమైన వెంటనే ఆదాయం, అప్పులు, ఖర్చులు, వ్యక్తిగత అలవాట్లు తదితర ఆర్థిక అంశాలపై చర్చించేందుకు చాలా మంది సంకోచిస్తారు. కానీ ఆర్థిక విషయాలను నిజాయితీగా చర్చించుకోవాలి. నిజాయతీగా ఉండటం వల్ల దంపతుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతుంది. అలాగే మీరు ఆర్థికంగా ఎక్కడున్నారో తెలుసుకోవడం సాధ్యమవుతుంది. సురక్షితమైన భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు వీలు కలుగుతుంది. ఖర్చు చేసే విషయంలో వ్యక్తుల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఒకరు సేవింగ్స్ చేస్తే.. మరొకరు దుబారా ఖర్చులు చేస్తుంటారు. అలాగే ఒకరికి పెట్టుబడులపై అవగాహన ఉంటే.. మరొకరికి పొదుపు చేయడంపై దృష్టి ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో దంపతులు తమ మధ్య సమన్వయం సాధించడం చాలా అవసరం. వాస్తవానికి ఒక వ్యక్తి బలం, మరో వ్యక్తి బలహీనతను దూరం చేయగలగాలి. అప్పుడే ఆర్థిక విషయాలపై మెరుగైన నియంత్రణ సాధించేందుకు వీలవుతుంది. ఫలితంగా భవిష్యత్ ఆర్థికంగా బాగుంటుంది.




# లాభాలే కాదు ఈ నష్టాలూ ఉంటాయి..

మీ క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేయాలనుకుంటున్నారా? అయితే కొన్ని విషయాలు ముందే తెలుసుకోండి. యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేయడం ద్వారా లాభాలతో పాటు కొన్ని ప్రతికూల అంశాలూ ఉన్నాయి. కొన్నిసార్లు ఇబ్బందులు పడాల్సి రావొచ్చు. ఆ వివరాలేంటో ఓసారి పరిశీలిద్దాం.

డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించటంలో భాగంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)తో క్రెడిట్ కార్డులను సైతం లింక్ చేసుకునేందుకు అనుమతించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రూపే క్రెడిట్ కార్డులు వాడుతున్నవారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే చాలా బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డుల వినియోగదారులకు యూపీఐతో లింక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి. అయితే, ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు లింక్ చేసుకోవడం ద్వారా ప్రయోజనాలే కాదు.. కొన్ని ప్రతికూలతలూ ఉన్నాయి. అవేంటో కచ్చితంగా తెలుసుకోవాలి.

లాభాలు.. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటేనే యూపీఐ చెల్లింపులు చేయొచ్చు. ఆర్‌బీఐ నిర్ణయంతో రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసి క్రెడిట్ లిమిట్ వరకు పేమెంట్లు చేయొచ్చు. తిరిగి చెల్లించేందుకు కొంత సమయం ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. డెబిట్ కార్డు ద్వారా జరిపే యూపీఐ పేమెంట్లకు ఎలాంటి రివార్డులు ఉండవు. అదే క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లూ పొందొచ్చు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. పాయింట్ ఆఫ్ సేల్ (%ఖూూ%) కార్డు స్వైప్ మెషిన్లు లేని చిన్న దుకాణాల్లోనూ యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డులను వినియోగించుకోచ్చు. యూపీఐ ద్వారా జరిపే చిన్న చిన్న పేమెంట్లు కూడా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో దర్శనమిస్తాయి. అదే క్రెడిట్ కార్డు ద్వారా చేస్తే.

. బ్యాంక్ స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంటుంది. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో మాత్రమే నమోదవుతాయి.

ప్రతికూలతలు..

మాస్టర్, వీసా వంటి నెట్‌వర్క్‌లపై పనిచేసే క్రెడిట్ కార్డులను యూపీఐతో లింక్ చేసుకునే అవకాశం లేదు. కేవలం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఇలా యూపీఐతో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధిస్తారు. వ్యాపారులపై దీని వల్ల అదనపు భారం పడుతుంది. అంటే యూపీఐతో జత చేసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఈ తరహా పేమెంట్లను వారు స్వీకరించటాని కి నిరాకరించవచ్చు. వ్యక్తిగత యూపీఐ ఐడీని ఉపయోగించే చిన్న వ్యాపారాలకు క్రెడిట్ కార్డ్‌లతో యూపీఐ లావాదేవీల పేమెంట్లు సాధ్యం కాదు. బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోయినా క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు.

# గొప్పలు చెప్పుకున్న కెనడా ప్రధాని

ఖలిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ.. వారి ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా కెనడా విఫలమైంది. కెనడా వేదికగా వేర్పాటువాద మూకలు రెచ్చిపోతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఆ దేశ ప్రధాని మాత్రం చెవికి ఎక్కించుకోవడం లేదు. సరికదా తిరిగి భారత్‌పైనే నిందలు వేస్తున్నారు. గత జూన్‌లో ఖలిస్థాన్ ఉగ్రవాది ఒకరు హత్యకు గురైతే.. ఇందులో భారత్ ఏజెంట్ల హస్తం ఉందని ఏకంగా కెనడా పార్లమెంట్ వేదికగా ప్రకటన చేశారు.

ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి కెనడా ప్రధాని భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. తమ బహిరంగ ప్రకటనలతో భారత్ భవిష్యత్తు కార్యాచరణ విషయంలో వెనకడుగు వేసిందని బీరాలు పోయారు. భారత్‌పై చేసిన ఆరోపణలను సమర్థించుకొనే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హౌస్ ఆఫ్ కామన్స్‌లో తాను చేసిన ప్రకటన భారత్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారి కెనడాను సురక్షిత ప్రదేశంగా మార్చేందుకు దోహదపడిందని చంకలు గుద్దుకున్నారు.

కెనడాకు చెందిన సీటీవీ న్యూస్‌కు సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసులో భారత్‌కున్న సంబంధాలు మీడియాకు లీకయ్యే అవకాశం ఉండటంతో ముందుగా తానే సెప్టెంబర్ 18న బహిర్గతం చేశానని కెనడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఈ పరిణామాలపై ప్రభుత్వానికి పూర్తి పట్టుందని కెనడా పౌరులకు తెలియజేయడానికి ఈ చర్య ఉపయోగపడిందని అన్నారు. 'కెనడాలో చాలా మంది అభద్రతాభావంతో ఉన్నారు.. ముఖ్యంగా నిజ్జర్ హత్య తర్వాత బ్రిటిష్ కొలంబియాలో సిక్కుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీని వెనుక భారత ప్రభుత్వ హస్తం ఉందని మాకు తెలుసు లేదా నమ్మడానికి మాకు విశ్వసనీయమైన కారణాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో ప్రజల రక్షణకు అవసరమైన అన్ని దౌత్య, భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు ఇలాంటి ఇంకో ఘటన చోటుచేసుకోకుండా మరోస్థాయి నిరోధకం ఉండాలని భావించాం.. ఈ క్రమంలో వారు (భారత్) ఇలాంటి మరో చర్య తీసుకోకుండా అడ్డుకోవాలనుకున్నాం' అని ట్రూడో వివరించారు.

# సెక్రెటరీతో టెక్ సంస్థ సీఈఓ ఒప్పందం..



ఓ టెక్ సంస్థ సీఈఓ తన వద్ద సెక్రెటరీగా పనిచేసిన మహిళను బానిస మాదిరిగా ఉండాలని అందుకోసం ఏకంగా ఓ ఒప్పందం చేసుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం ఆమె నడుచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు. అంతేకాదు, అతడికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు సుఖాన్ని అందించాలి. విస్తుగొలిపే ఈ ఒప్పందంతో మహిళను బానిసగా చేసుకున్న అతడి వికృత ప్రవర్తన గురించి ఆలస్యంగా బయటపడింది. బాధితురాలు ఫిర్యాదుతో ఆ సీఈఓ బాగోతం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన ఓ టెక్ కంపెనీ సహ-వ్యవస్థాపకుడు తన మాజీ సెక్రెటరీని సెక్స్ బానిసగా చేసి.. చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శాన్-ఫ్రాన్సిస్కో సంస్థ ట్రేడ్‌షిఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు క్రిస్టియన్ లాంగ్.. తన వద్ద పనిచేసిన మహిళా ఉద్యోగిని సెక్స్ బానిసగా చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజే 'బానిస ఒప్పందం'పై బలవంతంగా సంతకం చేయించారని బాధితురాలు వ్యాజ్యం దాఖలు చేసింది. జేన్ డో అనే ఆమె.. లాంగ్ తనపై సంవత్సరాలపాటు అత్యాచారానికి పాల్పడి.. అత్యంత క్రూరంగా వ్యవహరించాడని ఆరోపించింది. ఈ వ్యాజ్యంలో ఆ కంపెనీపై కూడా ఆరోపణలు చేసింది.

భౌతికంగా హింసించడం, మూత్ర విసర్జన చేయడం, పలు వస్తువులను ప్రయివేట్ భాగాల్లోకి చొప్పించడం సహా అత్యంత క్రూరమైన చర్యలకు లాంగ్ పాల్పడినట్టు పేర్కొంది. అటు, లాంగ్ దుష్ప్రవర్తన కారణంగా ఈ ఏడాది ప్రారంభంలో ఎగ్జిక్యూటివ్‌ని సీఈఓగా తొలగించిన తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అతడిపై తీవ్రమైన లైంగిక ఆరోపణల గురించి ఫిర్యాదులు రావడంతో యాజమాన్యం ఉద్వాసన పలికింది. బాధితురాలు ఈ బానిస ఒప్పందం గురించి హెచ్‌ఆర్‌కు ఫిర్యాదు చేయగా.. 2020లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. దావాతో సమర్పించిన ఒప్పంద పత్రం ప్రకారం.

. 'తన యజమానికి సెక్స్ అవసరమైనప్పుడు అతని కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.. కాలర్ ధరించనప్పుడు కూడా అతడితో సెక్స్‌కు నిరాకరించకూడదు.. ఆమె తన యజమానిని మొదటిసారిగా ప్రైవేట్‌గా చూసినప్పుడల్లా మోకాళ్లపై నిలబడి అతని కోసం ఏదైనా చేయగలదా అని అడగాలి.. ఒప్పందం ప్రకారం యజమాని విధించిన శిక్షను బానిస స్వీకరించాలి. అతడి పట్ల కోపం, నిరుత్సాహం లేదా విసుగు ప్రదర్శించకూడదు.. సరైన వస్త్రధారణతో పాటు బరువు కూడా 130-155 పౌండ్ల మధ్య ఉండాలి.. తన పురోగతిని వివరించే నివేదికను వారానికి ఒకసారి లాంగ్‌కి అందించాలి.. అన్ని విధాలుగా యజమానికి పూర్తిగా లొంగిపోవడానికి అంగీకరించాలి.. శిక్షకు గురికాకుండా యజమాని ఆదేశాన్ని పాటించడానికి ఎటువంటి పరిమితులు లేవు.. ఒప్పందంలోకి ప్రవేశించిన తర్వాత అందులోని మార్గదర్శకాలకు అనుగుణంగా శరీరంపై సర్వాధికారాలు యజమానికి చెందుతాయి..' అని షరతుల్లో పేర్కొన్నారు.

బాధితురాలు మాట్లాడుతూ.. తాను ఉద్యోగాన్ని ప్రేమిస్తున్నందున ట్రేడ్‌షిఫ్ట్‌లో వచ్చిన అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఒప్పందంపై సంతకం చేసినట్టు చెప్పారు. ఈ ఆరోపణలను మాత్రం లాంగ్ ఖండించడం గమనార్హం. ఏకాభిప్రాయంతో తమ మధ్య లైంగిక సంబంధం కొనసాగిందని అన్నారు. అటు, టెక్ సంస్థ మాత్రం ఈ ఆరోపణలపై స్పందించడానికి నిరాకరించింది.



# వరుస ఫ్లాప్స్ తర్వాత కృతిశెట్టికి గోల్డెన్ ఛాన్స్?

టాలీవుడ్‌లో మల్టీస్టారర్ సినిమాలపై బాగా దృష్టి పెరుగుతున్న తరుణంలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. టాలీవుడ్‌లో మల్టీస్టారర్ సినిమాలపై బాగా దృష్టి పెరుగుతున్న తరుణంలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఈసారి ఆయన దగ్గుబాటి వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లను ఒకే తెరపైకి తీసుకురాబోతుండటం విశేషం. ఎంటర్టైన్మెంట్ కథలతో వరుస సక్సెస్‌లు అందుకున్న అనిల్ రావిపూడి ఈ కాంబినేషన్‌ను ఎలా మలచబోతున్నారనే ఆసక్తి ఇండస్ట్రీ వర్గాల్లో నెలకొంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జోరుగా సాగుతోంది. కథలో ఇద్దరు హీరోలకు సమాన ప్రాధాన్యం ఉంటుందని, ఫ్యామిలీ, కామెడీ, ఎమోషన్స్ మేళవించిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనుందని సమాచారం. వెంకటేష్‌కు అనిల్ రావిపూడితో ఇప్పటికే ఉన్న హిట్ ట్రాక్ రికార్డ్ ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. ఇక ఈ సినిమా హీరోయిన్ల విషయంలో కూడా ఇంట్రెస్టింగ్ చర్చలు జరుగుతున్నాయి. మెయిన్ హీరోయిన్‌గా కీర్తి సురేష్ పేరు పరిశీలనలో ఉండగా, మరో కథానాయికగా కృతి శెట్టి ఎంపిక అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి కనిపించే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. ఉప్పెన సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి, ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు లాంటి హిట్లలో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. చాశ్రీంశీ =ముం – పాటతో అడ్డంగా బుకైనా శ్రుతిహాసన్! కోలీవుడ్ వైపు అడుగేసిన కృతి అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ కొంత మందగించింది. టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో కోలీవుడ్ వైపు అడుగులు వేసిన కృతి, అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇప్పటికే కొన్ని తమిళ ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉండగా, ఇప్పుడు ఈ మల్టీస్టారర్ చేస్తే ఇది కృతికి టాలీవుడ్ లో మంచి కంబ్యాక్ ప్రాజెక్టు అయ్యే అవకాశముంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సినిమాల్లో ఇప్పటివరకు ఫ్లాపులు లేవు. ఆయన తీసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టడంతో పాటు ప్రేక్షకులను అలరించింది. ఈ నేపథ్యంలో ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్ కృతికి కంబ్యాక్ అవకాశాన్ని అందించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జూన్ లో సెట్స్ పైకి కాగా ఈ సినిమాను జూన్ నెలలో సెట్స్‌పైకి తీసుకెళ్లేలా అనిల్ ప్లాన్ చేస్తున్నారట. షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసి, ఈ ఏడాది చివరికల్లా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ముగించాలనే లక్ష్యంతో యూనిట్ ముందుకు సాగుతోంది. 2027 సంక్రాంతి కానుకగా సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రణాళికలు రచిస్తున్నారు. అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వార్తలు ఇప్పటికే సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ప్రభాస్ అంటే నమ్మకం..



ఒకసారి

తనవాళ్లు అంటే జీవితాంతం తోడే! సంతోష్ శోభన్, సంగీత్ శోభన్.. ఈ ఇద్దరు కుర్ర హీరోలు నేడు టాలీవుడ్‌లో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారంటే దానికి ప్రధాన కారణం ప్రభాస్ ఇచ్చిన సపోర్ట్. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ మనసు వెన్న అని అందరికీ తెలిసిందే. కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఆయన ఒక 'డార్లింగ్'. ముఖ్యంగా తనను నమ్మిన వారికి, తన సన్నిహితులకు అండగా నిలవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరు. దివంగత దర్శకుడు శోభన్ కుమారులైన సంతోష్ శోభన్, సంగీత్ శోభన్ కెరీర్‌ను ప్రభాస్ వెనకుండి నడిపిస్తున్న తీరు చూస్తుంటే, స్నేహానికి ఆయన ఇచ్చే విలువ ఏంటో అర్థమవుతుంది. తాజాగా సంగీత్ శోభన్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్ వ్యక్తిత్వాన్ని మరోసారి చాటిచెప్పాయి. ఆ వివరాలు ఇలా వున్నాయి..శోభన్ వారసులకు ప్రభాస్ అండ: సంతోష్ శోభన్, సంగీత్ శోభన్.. ఈ ఇద్దరు కుర్ర హీరోలు నేడు టాలీవుడ్‌లో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారంటే దానికి ప్రధాన కారణం ప్రభాస్ ఇచ్చిన సపోర్ట్. దర్శకుడు శోభన్ రూపొందించిన 'వర్షం' సినిమా ప్రభాస్ కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆ కృతజ్ఞతతోనే ప్రభాస్ వారి కుమారులకు కెరీర్ ఆరంభం నుండి గట్టి పుష్ ఇస్తూ వస్తున్నారు. ఇక యూవీ క్రియేషన్స్ వంటి పెద్ద బ్యానర్‌లలో అవకాశాలు ఇప్పించడమే కాకుండా, తన సర్కిల్‌లోని నిర్మాతలకు కూడా వీరిని రికమెండ్ చేస్తూ ఒక అన్నలా వెన్నంటి ఉంటున్నారు. చాశ్రీంశీ =ముం – పాటతో అడ్డంగా బుకైనా శ్రుతిహాసన్! సంగీత్ శోభన్ క్లారిటీ: సంగీత్ శోభన్ నటించిన 'రాకస' సినిమా ఏప్రిల్ 3న విడుదల కానున్న నేపథ్యంలో, ఆయన ప్రభాస్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "చాలామంది వర్షం సినిమా హిట్ కాబట్టే ప్రభాస్ అన్న మాకు సపోర్ట్ చేస్తున్నారని అనుకుంటారు. కానీ ఆ సినిమా ఒకవేళ ఫ్లాప్ అయినా సరే ఆయన మాకు ఇలాగే సాయం చేసేవారు" అని సంగీత్ గట్టిగా చెప్పారు. ఇక ప్రభాస్ క్యారెక్టర్ అలాంటిదని, తన మనుషులు అనుకుంటే విజయాపజయాలతో సంబంధం లేకుండా జీవితాంతం తోడుంటారని ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2015లో కెరీర్ స్టార్ట్ చేసిన సంతోష్‌కు సరైన కమర్షియల్ సక్సెస్ రావడానికి చాలా సమయం పట్టింది. దాదాపు 10 సినిమాలు చేసినా, మొన్నటి 'కపుల్ ఫ్రెండ్లీ' వరకు ఆయనకు పెద్ద హిట్ దక్కలేదు. అయినా సరే ప్రభాస్ ఎక్కడా వెనకడుగు వేయలేదు. సంతోష్‌కు అవకాశాలు వచ్చేలా చూస్తూనే ఉన్నారు. ఇక తమ్ముడు సంగీత్ 'మ్యాడ్' సిరీస్‌తో తనకంటూ ఒక కామెడీ ట్రాక్ క్రియేట్ చేసుకుని దూసుకుపోతున్నాడు. ప్రభాస్ ఇచ్చిన నమ్మకమే వీరిద్దరినీ ఇండస్ట్రీలో నిలబెట్టింది.ప్రభాస్ కేవలం బాహుబలి మాత్రమే కాదు, ఒక గొప్ప మనసున్న మనిషి అని ఈ సోదరుల విషయంలో నిరూపితమైంది. సినిమా రిజల్ట్‌తో సంబంధం లేకుండా ఒక వ్యక్తిని నమ్మడం, వారికి అండగా నిలబడటం అనేది ఈ రోజుల్లో చాలా అరుదు. ప్రభాస్ చూపిస్తున్న ఈ ఆప్యాయత చూస్తుంటే, ఆయన ఎందుకు అందరికీ 'డార్లింగ్' అయ్యారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సంగీత్ శోభన్ నటిస్తున్న 'రాకస' కూడా మంచి విజయం సాధించాలని, ఈ అన్నదమ్ములు ఇండస్ట్రీలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.

# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్ ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను.






మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ




డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన

చిరు

'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# తెరపైకి మరో రామాయణ కావ్యం

## వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల




భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.